నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

ఆదివారం 31 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 31, 2023
VIKARABAD
పేజీలు : 8
PAGES



సమావేశంలో మాట్లాడుతున్న ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు


సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు

## పారదర్శకంగా..

# పథకాల అమలు

అభయహస్తం పథకం కింద ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజాప్రతినిధులతో ప్రజాపాలనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలన్న సదుద్దేశంతోనే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని, అభయహస్తం పథకం దరఖాస్తులు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చూడాలని ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వారి కోసం తెల్లకాగితంపై దరఖాస్తులు రాయించుకుని వారికి రసీదులు ఇవ్వాలని రెవెన్యూ, ఇతర శాఖల అధికారులకు మంత్రి సూచించారు. ప్రజాపాలన కార్యక్రమ విజయవంతానికి కృషి చేస్తున్న ప్రభుత్వ అధికారులను మంత్రి అభినందించారు.

– ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 30

- పేదలకు ఆరు గ్యారెంటీలు అందేలా చూస్తాం
- ప్రజలకు అందుబాటులో ఉండాలన్న సదుద్దేశంతోనే ప్రజాపాలన
- అభయహస్తం పథకం దరఖాస్తులను అందుబాటులో ఉంచాలని ఆదేశం
- వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయండి
- రేషన్‌కార్డుల కోసం వచ్చే దరఖాస్తులు స్వీకరించి రసీదులు ఇవ్వాలని సూచన
- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌రాబు
- రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశం

8

## శివారు..

# కొత్త హుషారు

- న్యూ ఇయర్ వేడుకలకు సన్నాహాలు
- రిసార్టులు బుక్.. గెస్ట్ హౌస్‌లు ఫుల్
- కుటుంబసభ్యులతో కలిసి కొందరు, స్నేహితులతో కలిసి ఇంకొందరు
- ఉత్సాహంగా వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు

సెంటర్ స్ప్రెడ్‌లో..

2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024కు స్వాగతం పలికేందుకు ఉమ్మడి జిల్లావాసులు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది చివరి రోజు సందడిగా గడిపేందుకు ఇష్టపడుతున్నారు. పట్టణాల శివారుల్లోని ఫాం హౌస్‌లు, గెస్ట్ హౌస్‌లు, రిసార్టులను వేదికగా చేసుకుంటున్నారు. పేరుగాంచిన రిసార్టులు ఇప్పటికే బుక్ అయిపోగా.. చిన్నాచితక గెస్ట్‌హౌస్‌లు, ఫాం హౌస్‌లకు సైతం మస్తు డిమాండ్ ఉన్నది. కొందరు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపేందుకు ఆధ్యాత్మిక క్షేత్రాల వైపు వెళ్లాలనుకుంటుండగా, మరికొందరు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఆసక్తి చూపుతున్నారు. ఇంకొందరు తమ కాలనీల్లోనే కేక్‌లు కట్ చేసి పటాకులు కాల్చి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేలా ప్లాన్ చేసుకుంటున్నారు.

– పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 30



ఆరు గ్యారెంటీలకు వెల్లువలా దరఖాస్తులు

గంటల కొద్దీ క్యూలో ఉంటున్న జనం

# గ్యారెంటీల గాబరా..

'కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ'లకు దరఖాస్తు చేసుకునేందుకు జనం ఆగమాగమవుతున్నారు. శనివారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఆరు గ్యారెంటీల దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. దరఖాస్తుల ఫామ్‌ల కోసం తిప్పలు ఒక ఎత్తు అయితే.. ఇచ్చేందుకు పడే అవస్థలు మరో ఎత్తు అవుతున్నది. ఎప్పటికప్పుడు కంప్యూటరీకరణ చేస్తామన్న ప్రభుత్వం.. అది పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు.. రేషన్ కార్డు ఉన్నవారు.. లేనివారు అంతా దరఖాస్తు చేసుకుంటున్నారు.

లోపలి పేజీల్లో..

– న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ


మర్పల్లి మండలంలోని పెద్దాపూర్‌లో గుంపులుగుంపులుగా దరఖాస్తులు ఇస్తున్న గ్రామస్తులు